గ్రిగ్స్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - రణస్థలం: మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలో 77వ అంతర పాఠశాలల జోనల్ గ్రిగ్స్ పోటీలను విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావులు క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక, సమూహంలో కలిసిపోవడం, బలమైన స్నేహబంధాలు ఏర్పరచడం, నాయకత్వ లక్షణాలు వికసించడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, ప్రధానోపాధ్యాయులు బి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో 'విశ్వేశ్వరయ్య కాయగూరల షాపులు'

విశాలాంధ్ర - నరసన్నపేట: స్థానిక బజారు వీధిలో 22 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన విశ్వేశ్వరయ్య కాయగూరల షాపింగ్ కాంప్లెక్స్ శిథిలావస్థకు చేరుకుంది. గత 2002వ సంవత్సరంలో నాటి పంచాయితీ సర్పంచ్‌గా వున్న పుచ్చల

విశ్వేశ్వరరావు హయాంలో సుమారు 20 లక్షలతో నిర్మాణం చేసిన ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో కొన్ని దుకాణాలు మాత్రమే వాడుకలో ఉండగా, మరికొన్ని దుకాణాలు వృధాగా పడివున్నాయి. నాడు ఈ స్థలంలో పూరిపాకల్లో కూరగాయల దుకాణాలు అగ్నికి ఆహుతి అవ్వటంతో డి.ఆర్.డి.ఏ నిధులు, కూరగాయల వ్యాపారులు ఇచ్చిన నగదుతో నిర్మాణం చేసిన ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో కొంతమంది అప్పటి రాజకీయ నాయకుల సహకారంతో ముందు షాపులు తీసుకోవటంతో వెనుక ఉన్న షాపులు వినియోగం చేయకుండా వృధాగా పడివున్నాయి. అయితే గత వైసిపి పాలనలో డిప్యూటీ సి.ఎం ధర్మాన కృష్ణదాస్ విశ్వేశ్వరయ్య షాపింగ్ కాంప్లెక్స్‌ను పడగొట్టి, దాని స్థానంలో రైతు బజారు నిర్మాణం కోసం అధికారులతో కొలతలు వేయించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం విశ్వేశ్వరయ్య కాయగూరల షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో రైతు బజారు నిర్మాణం చేసి, పట్టణ ప్రజానీకానికి, కూరగాయల వ్యాపారులందరికీ సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

12 వరకు ఎస్సీ కులగణనపై అభ్యంతరాల స్వీకరణ

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జనవరి 07వ తేదీతో గడువు ముగియ నుండటంతో మరొక 5 రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటనలో ఆదేశించారు.

లూయిస్ బ్రెయిలీకి ఘన నివాళి

విశాలాంధ్ర - ఎల్ఎన్ పేట: ఎల్ ఎన్ పేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు, లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్, సామాజికవేత్త, దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు సెక్షన్ జిల్లా కన్వీనర్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ లైన్ డా. ఎం.కె మిశ్రో ఆధ్వర్యంలో ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా. మిస్రో లూయిస్ బ్రెయిలీ జీవిత విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మిశ్రో గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని ఆచంటి రమణమ్మ అనే అంధురాలికి కొంత నగదు రూపంలో విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ పాణిగ్రహి, ఉపాధ్యాయులు టి.ఉపేంద్ర పాల్గొన్నారు.

ప్రధాని మోడీ సభకు ప్రజలు తరళి రావాలి

రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గురజాపు రాము

విశాలాంధ్ర - రణస్థలం: విశాఖలో ఈనెల 8వ తేదీన బుధవారం జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు విజయ నగరం పార్లమెంట్ నియోజవర్గం నుంచి ప్రజలు తరలి రావాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము కోరారు. మండల కేంద్రంలో రాము విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా విశాఖ వస్తున్న ప్రధాని మోదీకి అఖండ స్వాగతం పలికేందుకు అంతా తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సభ విజయవంతం చేసేందుకు విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఉన్న టీడీపీ రజక సాధికార కమిటీ సభ్యులు, టీడీపీ రజక సంఘం నాయకులు తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ రాము కోరారు.

నాయకత్వ లక్షణాల పెంపుతో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: నాయకత్వ లక్షణాల పెంపుతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డీఈవో డాక్టర్ ఎస్. తిరుమలచైతన్య అన్నారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో ఎంఈవోలు, హెచ్ఎంలకు నిర్వహిస్తున్న స్టూడెంట్ లీడర్ డెవలప్మెంటు ప్రోగ్రాం (ఎస్ఎల్డీపీ) శిక్షణా తరగతుల్లో మంగళవారం ఆయన మాట్లాడారు. బోధనా స్థాయి పెంపు, నాణ్యమైన విద్యను అం దించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిజ్ఞానాన్ని జోడించి వినూత్న బోధనతో మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. శిక్షణ ద్వారా తెలుసుకున్న విషయాలను అన్వయించి నిర్దేశించిన లక్ష్యాన్ని చేర కోవాలన్నారు. ఈ సందర్భంగా కో కరికులం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర పరిశీలకుడు ఎన్.అమ్మినాయుడు, జిల్లా పరిశీలకుడు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జడ్పీ బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్‌లో 2024-25 సంవత్సరం సవరణ బడ్జెట్, 2025-26 సంవత్సరం అంచనా బడ్జెట్‌ను ఆమోదించేందుకు జిల్లా ప్రజా పరిషత్ నూతన సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అభి వృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరగనుందని అన్నారు. జిల్లా అభివృద్ధికి కేటాయించిన నిధుల వివరాలు ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలి పారు. సమావేశానికి ఆహ్వానం అందిన ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. సమావేశంలో భాగంగా 1వ స్థాయి సంఘ సమావేశాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు.

చీకట్లో జాతీయ జెండా... రైల్వే అధికారుల నిర్వాకం...!

విశాలాంధ్ర - ఆమదాల వలస: శ్రీకాకుళం రోడ్డులోని రైల్వే స్టేషన్ దగ్గర రాత్రిపూట నిర్వహించే జాతీయ జెండా ఇది. దీనిని భారతీయ రైల్వే అధికారులు నిర్వహిస్తున్నారు. రాత్రిపూట జెండాను ఎగుర వేయడంలో ఎలాంటి ఇబ్బంది లేదు. చట్టవిరుద్ధం లేదు. అయితే రాత్రిపూట జాతీయ జెండాను ఎగుర వేయడానికి ప్రధాన షరతు ఏమిటంటే సరైన వెలుతురు ఉండేలా చూడటం. లేకపోతే ఇది జాతీయ జెండాకు పెద్ద అవమానం. ఎగురవేసే ప్రదేశంలో సరైన వెలుతురును తప్పనిసరి చేసే ఫ్లాగ్ కోడ్‌ను ఉల్లంఘించడం, ఇది చూపరులకు, ప్రయాణీకులకు, పౌరులకు స్పష్టంగా కనిపించేలా ఉండాలి. రాత్రి వేళల్లో ఎగురవేసే జెండాకు వెలుతురు ఇవ్వాలని పలుమార్లు రైల్వే అధికారులకు విన్నవించినా ఎవరూ స్పందించడం లేదు. ఇది రైల్వే అధికారుల నిర్లక్ష్యమే కాదు, భారతీయ రైల్వేలోని ఈస్ట్ కోస్ట్ జోన్ రైల్వే అథారిటీ జాతీయ జెండాకు అవమానం కూడా అని హైకోర్టు న్యాయవాది పైడి విశ్వేశ్వరరావు తెలిపారు.

11న ధర్నాని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మెలియాపుట్టి: ఐటీడీఏ సాధన కొరకు చేపడుతున్న ఈనెల 11వ తేదీన ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. మంగళవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో గల ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ఐటీడీఏ సాధనకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవ రావు మాట్లాడుతూ జిల్లా విభజన తర్వాత శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏ లేకుండా పోయిందని, ఇప్పుడున్న శ్రీకాకుళం జిల్లాకు 16 మండలాల్లో ఆదివాసులు న్నారని, ఆదివాసీలందరికీ భౌగోళికంగా అందుబాటుగా మెలియాపుట్టి సెంటర్ పాయింట్‌గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దీనబంధుపురం సర్పంచ్ ప్రతినిధి సవర వెంకటేష్, ముకుందపురం సర్పంచ్, ఏఐకేఎంఎస్ నాయకులు సవర భాస్కర రావు, శ్రీను, ఆంపురం సర్పంచ్ జమ్మయ్య, మాజీ సర్పంచ్ సవర బైరేగి, వర్మ, గొట్టిపల్లి సర్పంచ్ గొల్ల జనార్ధన్, సవర గణేష్, లక్ష్మణ్, యువకులు తదితరులున్నారు.

లారీ యజమానుల ఆందోళన

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం చిలకపాలెంకు సమీపంలో అన్నంపేట వద్ద లారీ యజమానులు మంగళవారం ఆందోళన చేపట్టారు. చిలకపాలెం పరిసర గ్రామాల్లో అనుమతులు ఉన్న పలు క్వారీల నుంచి గ్రావెల్, మట్టి తదితర వాటిని లారీల ద్వారా వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. అయితే గ్రావెల్ను తరలిస్తుండగా ఓ ప్రైవేటు ఏజెన్సీ వారు సీనరేజ్ వసూలు చేసు న్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి వసూళ్ల వల్ల తమతో పాటు వినియోగదారులకు కూడా ఆర్థిక భారమవుతుందని లారీ డ్రైవర్లు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి సీనరీజ్ తగ్గించి, ఆన్లైన్లో బిల్లులు ఇవ్వాలని లారీ యజమానులు డిమాండ్ చేస్తున్నారు. చిలకపాలెం, నందివాడ, లోలుగు, సర్పాపురం, కంచరాం తదితర గ్రామాల లారీ యజమానులు పాల్గొన్నారు.

కర్లమ్మలో పలు అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - కొత్తూరు: కొత్తూరు మండల కర్లమ్మ పంచాయతీలో సి.సి రోడ్డు పనులను పంచాయతీ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన దాసు నాయుడు ప్రారం భించారు. తమ పంచాయతీలో అన్ని వీధులు సిమెంట్ రోడ్డులుగా మార్చాలన్నదే పాలక మండలి ఆశయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గౌరీశంకర్, ఉప సర్పంచ్ మణికంఠ, మాజీ సర్పంచ్ పి.వెంకట్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్ పోటీ పరీక్షలతో మేధాశక్తి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న సెమ్స్ ఒలింపియాడ్ జాతీయస్థాయి టాలెంట్ టెస్ట్‌తో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని సంతబొమ్మాళి ఎంపియుపి మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు

రామారావు అన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా మంగళవారం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు ఫైనల్ స్థాయిలో ర్యాంకులు సాధిస్తే ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహమూర్తి, హరిప్రసాద్, కానూరి ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పి ఎస్ కే పావని, ప్రవల్లిక, కృష్ణ పాల్గొన్నారు.

స్వయంశక్తి సంఘాల ఉత్పత్తులకు మంచి ఆదరణ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు: మండలంలో మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులకు జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన సిక్కోలు డ్వాక్రా బజారులో మంచి గుర్తింపు వచ్చినట్లు సెర్ప్ డిఆర్‌డి ఎపిఎం గొడబ ప్రసాదరావు తెలిపారు. ఈ ప్రదర్శలో నువ్వలరేవుకు చెందిన ఎండు చేపలు, నెత్తళ్లు, స్కూల్ బేగ్స్, అనంతగిరికి చెందిన వేరుశనగ ఆయిల్ బాటిల్స్, పూండికి చెందిన పేపర్ ప్లేట్స్‌లకు మంచి ఆదరణ లభించిందన్నారు. కార్యక్రమంలో రేణుక, హరిప్రియ, నీలవేణి, వెంకటరావులు పాల్గొన్నారు.

టీడీపీ నేత తేజరావుకు పరామర్శ

విశాలాంధ్ర - మందస: మండలంలో హరిపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కనగల తేజరావు సోమవారం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శివాజీ, ఎమ్మెల్యే శిరీషాలు పరామర్శించారు. వారితో పాటు పీరుకట్ల విఠలరావు, దాసరి తాతారావు, బావన దుర్యోధన, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రయ్య, తమరియా భాస్కరరావు, బైరిశెట్టి గున్నయ్య, పుల్ల వాసు, సింగపురం వెంకట్‌లు ఉన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - నందిగాం: మండలం శివరాంపురం పంచాయతీ మొజవాడ గ్రామానికి చెందిన అట్టాడ సోనియా అనే యువతి అదృశ్యంపై ఎస్సై షేక్ మహమ్మద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. సోమవారం ఇంట్లో అందరితో ఆడుకున్న సోనియా తెల్లవారి లేచి చూడగా కనిపించలేదని తండ్రి నారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై చెప్పారు.

19 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-కంచిలి: మండలం ఎంఎస్ పల్లి కూడలి వద్ద విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై డివివి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్న సమయంలో అక్రమంగా తరలిస్తున్న 19 బస్తాల పిడిఎస్ బియ్యంని పట్టుకున్నారు. నారాయణ బట్టి గ్రామానికి చెందిన బుడ్డెపు అప్పన్నపై 6ఏ కేసు నమోదు చేసి బియ్యన్ని కంచిలి ఎం ఎల్ ఎస్ పాయింట్‌కి తరలించారు.

బదిలీ ఉద్యోగులకు ఘనసన్మానం

విశాలాంధ్ర-పొందూరు: మండలం దల్లిపేట సచివాలయంలో పనిచేసి బదిలీపై వెళ్ళిన పంచాయతీ కార్యదర్శి కూన లక్ష్మీనాయుడు, వీఆర్వో కె.సత్యసాయిలను మంగళవారం సచివాలయంలో ఘనంగా సన్మానించారు. పంచాయతీ సర్పంచ్ కంబాపు నీలవేణి, మాజీ ఎంపీటీసీ కంబాపు సూర్యారావు, మాజీ సర్పంచ్ బడే రఘురామిరెడ్డిలు దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ నీలవేణి మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందిన ఉద్యోగులకు ఎక్కడైనా గుర్తింపు గౌరవం లభిస్తుందని అన్నారు. క్రమశిక్షణ ప్రజా సమస్యల పరిష్కారంలో శాంతి స్నేహ సంఘీభావంతో మెలిగే ఉద్యోగులకు ప్రతిచోట ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరిశుభ్ర భారత్ సాధన మనందరి కర్తవ్యం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: దేశాన్ని శక్తివంతమైన, బలమైన ప్రపంచంలో అత్యంత అగ్రగామి దేశంగా తయారు చేసే నిరంతర శ్రామికులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని ప్రధానమంత్రి మానస పుత్రిక స్వచ్ఛ భారత్ అని, స్వచ్ఛమైన భారతావని సాధనే మనందరి బాధ్యతగా భావించి ప్రతీ ఒక్కరూ వారి వారి ప్రాంతాల్లో.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీకాకుళం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రముఖ సామాజిక వేత్త ఇజ్జాడ శ్రీనివాసరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ యాల్ల పోలినాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ గవర్నర్ గేదెల ఇందిరా ప్రసాద్‌లు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ 14 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో మెగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని దీన్ని ప్రతీ ఒక్కరూ విధిగా పాటించి పరిశుభ్రమైన స్వచ్ఛమైన భారత్ ఆవిష్కరణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల లక్ష్మీ, శాసపు జోగినాయుడు, వావిలపల్లి జగన్నాథనాయుడు, వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీ, పీజీ గుప్తా, సుగంధం సంజీవరావు, గొర్లె వాసుదేవరావు, గోలీ ఉమామహేశ్వరరావు, మెట్ట దనుంజయబట్లు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధే కూటమి ధ్యేయం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు: గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సారవకోట మండలం కూర్మనాథపురం, మూగుపురం, గోవర్ధనపురం, పురుషోత్తకర్ర, కూర్మన్నపేట, సవర కురిడింగి, సవర పేట, సింగం వలస నుండి బెజ్జి వరకు పక్కా రహదారుల నిర్మాణం కోసం కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రహదారులు లేక ఉన్న రహదారులు గొంతులతో ఏర్పడితే కనీసం నేతలు పట్టించుకోలేదని ప్రజలు గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఒకేరోజు ఒకే మండలంలోని ఎనిమిది గ్రామాల్లో ఈ రోడ్ల పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చీన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ధర్మానతేజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - హిరమండలం: పాఠశాల వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మండలంలోని పిండ్రువాడ కాలనీ ప్రాథమికోన్నత ఉన్నత

పాఠశాలను ఎంఈఓ కే.రాంబాబు, కాంప్లెక్స్ చైర్మన్ పూర్ణచంద్రరావు, సిఆర్‌పి బి.గోవిందరావు పరిశీలించారు. దీనిలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాంబాబుని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని, విద్యార్థుల యొక్క సంఖ్య పెంచాలని, అదేవిధంగా ఈ పాఠశాలలో ఉపాధ్యాయులందరూ 9 గంటలకే హాజరై వారి యొక్క సెల్ఫోన్లను హెచ్ఎం వద్ద డిపాజిట్ చేసి క్లాసులకు వెళ్తున్నారని ఈ నిర్ణయంపై ఎంఈఓలు అభినందించారన్నారు.

నాటుసారాపై దాడులు

విశాలాంధ్ర - సోంపేట: ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో విపరీతంగా విస్తరిస్తోన్న నాటుసారా నియంత్రణలో భాగంగా మంగళవారం ఆంధ్రా-ఒడిశా రాష్ట్రాల ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఒడిశా సరిహద్దు గ్రామాలైన గంజాం జిల్లా పొట్కాసింగ్‌లో 5600 లీటర్ల బెల్లపు ఊట, బడజోలలో 3వేల లీటర్లు, గొంగాపూర్‌లో 8వేల లీటర్లు మొత్తం 16,600 లీటర్ల ఎఫ్‌జె వాష్‌ను 200 లీటర్ల బెల్లపు ఊటలను అధికారులు, సిబ్బంది ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో శ్రీకాకుళం డిపిఈఓ, ఎఈఎస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, ఇచ్ఛాపురం, పాతపట్నం, సోంపేట, పలాస, శ్రీకాకుళం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, అలాగే ఒడిశా ఎక్సైజ్ 35 జట్లు పాల్గొన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేద్దాం



విశాలాంధ్ర - కవిటి: విశాఖలో బుధవారం జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామయ్యపుట్టుగలోని ప్రభుత్వ విప్ అశోక్ క్యాంప్ కార్యాలయం వద్ద అధికారులు, కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ మురళీమోహనరావు, బెహర, నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యేకు విన్నపాలు

- పింఛన్లు, ఇళ్ల కోసం దరఖాస్తులు అందజేత

- వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజా గ్రీవెన్స్ కు విన్నపాలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని విశాఖ ఎ కాలనీని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం నుంచే ప్రజలు తమ అర్జీలను అందజేసేందుకు పెద్ద ఎత్తున కార్యాలయం వద్దకు చేరుకున్నారు. గార, శ్రీకాకుళం రూరల్, నగర ప్రజల సమస్యలను తెలుసుకున్న గొండు శంకర్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపించారు. ముఖ్యంగా గ్రామాల్లో రోడ్లు, కాలువలు, డ్రైన్లు నిర్మాణం చేపట్టాలని ప్రజల నుంచి అధికంగా వినతులు వచ్చాయని తెలిపారు. వ్యక్తిగతంగా పింఛన్లు కావాలని, ఇళ్లు మంజూరు చేయాలని పలువురు దరఖాస్తులు అందజేశారు. గత వైసీపీ హయాంలో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైన్లు, పారిశుధ్యం, విద్యుత్ వంటి పనులను కూడా చేపట్టక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో పల్లె పండుగ, గ్రామసభలు నిర్వహించి సమస్యలను గుర్తించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం అయ్యాయని, వాటిని తిరిగి పునరుద్ధరించే దిశగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. నిరుపేదల ఆశలు నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరంతం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాటు పడుతోందని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా కాలువల్లో పూడికతీత పనులు, నగర పరిధిలో డ్రైన్లలో షిల్టు తొలగింపు చేపట్టినట్టు చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి సమస్యలను ఉన్నా తనను నేరుగా కార్యాలయంలో కలవచ్చునని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

రబీ పంటకు యూరియా సిద్ధం

- మండల వ్యవసాయ అధికారి దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - కవిటి: కవిటి మండలంలో రబీ పంటలు సాగు చేసే రైతులకు పిఎసిఎస్ వద్ద యూరియా సిద్ధంగా ఉందని ఏవో బి.దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం లోళ్లపుట్టుగ, బెజ్జిపుట్టుగ గ్రామాల్లో పొలం పిలుస్తోంది. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో రాగి, వరి నారుమళ్లను పరిశీలించారు. రబీ పంటలకు సంబంధించి పిఎసిఎస్లో యూరియా సిద్ధంగా ఉందని రైతులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియను, ఇంకను రైతుల వద్ద ఉన్న ధాన్యంను కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని, విక్రయించిన ధాన్యం డబ్బులు 24 గంటల్లో ఖాతాల్లో జమ అవుతున్నాయని, దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పవన్కుమార్, అమూల్య, రైతులు ఎన్ని రాంబాబు, లోళ్ల, శ్రీనివాసరావు, కింగ్ తదితరులు పాల్గొన్నారు.

రబీలో సాగవుతున్న వరి పంట

విశాలాంధ్ర - నరసన్నపేట: మండలంలోని రబీ సీజన్‌లో వరి పంట రైతులు సాగుచేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో వరి అధికంగా దిగుబడి రావటమే కాకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధర రైతాంగానికి సంతృప్తి కరంగా ఉండటంతో రబీలో వరి పంట సాగు చేస్తున్నారు. అయితే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు, వంశధార అధికారులు రబీకి సాగునీరు అందించలేమని చెప్పినా, రైతులు మండలంలో సుమారు 400ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో మండలంలో సుమారు 16వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు.

శారీరక దారుఢ్య పరీక్షల్లో 232 మంది అర్హత

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్ల సాయుధ పోలీసు మైదానంలో కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో భాగంగా మంగళవారం నిర్వహించిన శారీరక దారుఢ్య పరీక్షల్లో 232 మంది అర్హత సాధించారు. 600 మంది హాజరుకావల్సిఉండగా, 364 మంది హాజరయ్యారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో ఈ ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. ఈ నెల 8వ తేదీన హాజరుకావల్సిన అభ్యర్థులు ఈ నెల 11వ తేదీన హాజరుకావాలని ఎస్పీ సూచించారు.

మహర్షిలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలో గల మహర్షి విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులచే మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

కరస్పాండెంట్ కన్నా మాస్టారు ఆధ్వర్యంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఈ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి ఇండ్ల నుంచి వివిధ రకాల వంటలను తయారు చేయించి ఈ ప్రదర్శనను విజయవంతం చేశారు. సోంపేట ఎంఈఓ కృష్ణంరాజు, కంచిలి ఎంఈఓ శివరాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలించి విద్యార్థుల కృషిని అభినందించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్దసంఖ్యలో ఫుడ్ ఫెస్టివల్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు నిర్ధేశించుకోవాలి

విశాలాంధ్ర-కవిటి: విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటిని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని బాలక లోకనాదం(బుర్రకథ బృందం)విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బి.గొనపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలక లోకనాథం బుర్రకథ బృందం ప్రదర్శించిన విద్యార్థి మేలుకో మంచి సందేశాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా కథకులు విశ్వనాథం,వచనం జ్యోతి, హాస్యం బాలక లోకనాథం, డోలక్ పురుషోత్తం చే ప్రదర్శించిన

బుర్రకథలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ, మొక్కలు, విద్యార్థి జీవితం,సెల్ఫోన్ వాడకం, మరుగుదొడ్ల వినియోగం,పెద్దలను, తల్లిదండ్రు లను, గురువులను గౌరవించడం, సమాజంలో మంచి నడవడిక, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, లక్ష సాధన దిశగా పయనించడం వంటి అంశాలతో కూడిన మంచి సందేశంతో బుర్రకథ రూపంలో ప్రదర్శించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం బాబురావు, ఉపాధ్యాయ సిబ్బంది కళాకారులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు: గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మంజూరైన జాతీయ ఉపాధి హామీ పథకం ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేసిందని ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుణుపల్లి -డోకులపాడు తారురోడ్డు, మంచినీళ్లపేట-హుకుంపేట సిసి రోడ్డు గత ప్రభుత్వంలో మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపిపి వంక రాజు, జోగి అప్పారావు, దిలీప్, దుర్యోధనలు ఉన్నారు.

కొండములగాంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - రణస్థలం: రణస్థలం మండలంలో కొండములగం పంచాయతీ లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి కోరాడ త్రినాథరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రబీ ఈ పంటలో రైతులు తమ యొక్క పంటని నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. రైతులు ధాన్యంని తొందరగా నూర్పు వేసుకొని కొనుగోలు కేంద్రం ద్వారా మిల్లుకి పంపించవలసిందిగా తెలియపరిచారు. రబీలో మొక్కజొన్నలో చీడ పీడల యాజమాన్యం, సమగ్ర ఎరువులు యాజమాన్యం యొక్క ప్రాముఖ్యతని రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, గ్రామ పెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జలుమూరు: విశాఖ పట్టణంలో జరిగే ప్రధానమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రవణమూర్తి అధికారులకు ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తూ దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషిస్తున్న ప్రధానమంత్రి మోడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సారవకోట మండల సర్వసభ్య సమావేశంలో మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పార్టీ ప్రతినిధులు అనేకమంది పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీల్లో 'శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీల్లో నరసన్నపేట పట్టణం మారుతీనగర్-2వ వీధిలో ఉన్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌కు చెందిన

విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పోలాకి మండలం మబగాం గ్రామంలో ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకూ నిర్వహించిన బాల, బాలికల గ్రిగ్స్ పోటీల్లో శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌కు చెందిన విద్యార్థులు కబడ్డీ పోటీలో విన్నర్స్‌గా, షాట్‌పుట్ పోటీల్లో టి.ఉమాశంకర్ ద్వితీయ స్థానంలో విజయం సాధించగా, 100మీటర్ల పరుగు పందెంలో వి.రాజేష్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి బహుమతులు, ధృవపత్రాలు అందచేశారు. గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్రా రామకృష్ణ, పాగోటి లక్ష్మి, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు: గతంలో ఎన్నడూ లేని విధంగా మారుమూల గ్రామాల రహదారుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నరసన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం సాయంత్రం జలుమూరు మండలం పోగోడు నుండి గొటివాడ వరకు అరవై లక్షల రూపాయలతో నిర్మిస్తున్న తారు రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. గొట్టివాడ ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎలమంచిలి ఉయ్యాలచ్చన్నపేట మీదుగా 90 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న

తారు రోడ్డును ఆయన శంకుస్థాపన చేశారు. జేజే రోడ్ నుండి ఎలమంచిలి గ్రామం వరకు 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పనులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రహదారులు అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా నిర్ణయించిందని అన్నారు. ప్రతి రోడ్డు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని అన్నారు. ఆయనతోపాటు మండల స్థాయి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు బహుమతుల పంట

విశాలాంధ్ర-రణస్థలం: సంక్రాంతి సంబరాలు పునస్కరించుకొని రంగోత్సవ కార్యక్రమం పోటీలు స్థానిక శ్రీకాకుళం బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాధికారి తిరుమల చైతన్య ఆధ్వర్యంలో డైట్ కళాశాల నిర్వహించిన జిల్లాస్థాయి కర్చులర్ పోటిల్లో రణస్థలం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు రికార్డ్ స్థాయి బహుమతులు కైవసం చేసుకున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వై. పద్మజ, పి. మహాలక్ష్మి రంగళిలో ప్రథమస్థానం డిజిటల్ పోస్టర్ మేకింగ్ లో జస్వంత్ సాయి కు ద్వితీయ బహుమతి, హ్యాండ్ రైటింగ్ లో 10వ తరగతి విద్యార్థిని జి. ఝాన్సీ కు తృతీయ బహుమతి, ఫోక్ డాన్స్ లో 7వ తరగతి విదర్థినులు దున్న. సుమన, పి. మేఘనప్రియ, డి. ప్రత్యుష, వై. జాహ్నవిలు తృతీయ బహుమతులు గెలచుకోవడం విశేషం. వీరికి గైడ్ టీచర్ ఉదయకుమారి ఉపాధ్యాయిని వెళ్లారు. బహుమతులు గెల్చుకున్న విద్యార్థులు అందరికి ప్రిన్సిపాల్ పొట్నూరు. శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ పి. కృష్ణ, తెలుగు విభాగం టి. ప్రసాద్ లక్ష్మణరావులతో పాటు ఉపాధ్యాయ బృందం అందరూ హర్షం వ్యక్తం చేశారు.

ప్రధాని సభను జయప్రదం చేయండి

- ఎంపీడీఓ కాళీ ప్రసాద్‌రావు

విశాలాంధ్ర-హిరమండలం: విశాఖపట్నంలో జరుగు సమావేశం నకు మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొనెదల పవన్ కళ్యాణ్‌లు విచ్చేస్తున్న సందర్బంలో మండలంనకు రెండు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు మండలంలోని 110 మంది వరకు డ్వాక్రా మహిళలు, ఎన్ ఆర్ ఈ జి ఎస్ వేతనదారులు తదితరులు పాల్గొనాలని ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్ రావు తెలియజేశారు. 8 వ తేది ఉదయం 8 గంటలకు బయలు దేరవలసిన వారు బయలుదేరాలని పత్రికా ముఖం గా తెలిపారు. 1 బస్సు హిరమండలం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, రెండో బస్సు అక్కరాపల్లి వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఎన్ హనుమంత్ రావు, డిటి కే బాలకృష్ణ, ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఎపిఓ ఎ.శ్రీనివాస్ రావు, వెలుగు ఏపీఎమ్ సాయి లక్ష్మి, వి ఆర్ ఓ లు, వెలుగు సిబ్బంది ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టాటా న్యూ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- విశాఖపట్నం: టాటా న్యూలో తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ల మార్కెట్‌ప్లేస్‌ను ఆవిష్కరించడం ద్వారా రిటైల్ ఇన్వెస్ట్‌మెంట్ విభాగంలో టాటా డిజిటల్ తమ కార్యకలాపాలను విస్తరించింది. సేవింగ్స్ బ్యాంక్ అకౌంటు అవసరం లేకుండానే దిగ్గజ ఆర్థిక సంస్థల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఇన్వెస్ట్ చేయడం ద్వారా 9.1 శాతం వరకు వడ్డీ రేటును ఆర్జించేలా కస్టమర్లకు ఈ వినూత్న వేదిక సాధికారత కల్పిస్తుంది. ఇప్పుడు పెట్టుబడులు పెట్టడమనేది గతంలో కన్నా మరింత సులభతరంగా ఉంటుంది. నిరాటంకమైన డిజిటల్ ప్రక్రియ ద్వారా, కేవలం 10 నిమిషాల్లోనే టాటా న్యూ కస్టమర్లు అత్యంత తక్కువగా రూ. 1,000 నుండి తమ పెట్టుబడుల ప్రస్థానాన్ని ప్రారంభించవచ్చు. ప్రాథమిక పెట్టుబడి పరిమాణంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ఆర్థిక సాధికారత కల్పించేందుకు ఇది తోడ్పడుతుంది. రూ. 5 లక్షల వరకు బ్యాంక్ పెట్టుబడులపై డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ క్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) యొక్క బీమా ఉంటుంది

వేసవిలో నీటి ఎద్దడి నివారించాలి: ఎంపీపీ డాక్టర్ దాసు

విశాలాంధ్ర-సోంపేట: రాబోవు వేసవిలో నీటి ఎద్దడి ఎక్కడా రాకుండా ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అధికారులకు సూచించారు. ఆయన అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సాధారణ సమావేశం జరిగింది. గత ప్రభుత్వంలో700 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులు ఇంకా అనేక చోట్ల అసంపూర్తిగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు గ్రామాల ఎంపీటీసీ సభ్యులు కూడా ఇదే విషయమై నిలదీశారు. ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ మురళీమోహన్ స్పందిస్తూ మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి అన్ని గ్రామాలకునీరందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖపై జరిగిన చర్చలో కొండిరేవు బ్రిడ్జి నిర్మాణం గూర్చి ఎంపీపీ వివరాలు కోరడంతో ఏఈ ధనుంజయరావు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం ఇంకా టెండరు దశలో ఉందని పేర్కొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ బారువ రట్టి గ్రామాల మధ్య రహదారి నిర్మాణానికి స్థలాలిచ్చిన రైతులకు ఇప్పటి వరకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని రెవెన్యూ అధికారులను నిలదీశారు. అధికారులు ఇవ్వలేకపోతే తాను కొనుగోలు చేసి ఇస్తానని పేర్కొనడంతో తహశీల్దార్ అప్పలస్వామి స్పందిస్తూ త్వరలో ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. మండలంలో పలాసపురం, లక్కవరం గ్రామాల గుండా రహదారుల నిర్మాణానికి ఏళ్ల క్రితం శంకుస్థాపన జరిగినా నిర్మాణాలు ఎందుకు నిలిచిపోయాయని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు సరిగా అందక పనులు పూర్తి చేయలేదని ఏఈ ధనుంజయ తెలిపారు. విద్యాశాఖపై జరిగిన చర్చలో ఎంఈఓ కృష్ణంరాజుపై ఎంపీపీ దాసుతో పాటు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఎంపీపీతో పాటు వైకాపా సభ్యులకు ఆహ్వానాలు లేకుండా అధికారులు ప్రోటోకాల్ విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. కొర్లాం మెడికల్ ఆఫీసర్ శ్రీవందిత మాట్లాడుతూ తాజాగా విస్తరిస్తున్న వైరస్ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదకరమైన వైరస్ మాత్రం కాదని అన్నారు. విద్యుత్‌శాఖ ప్రతినిధి మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కోసం ప్రజలు ధరఖాస్తు చేసుకునేలా సభ్యులు సహకరించాలని కోరారు. ఒక కిలోవాట్ యూనిట్‌కు 80వేలు ఖర్చు అవుతుందని 30వేల రూపాయలు సబ్సిడీ పోను మిగతా 50వేల రూపాయలు బ్యాంకు అప్పు ద్వారా చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తడక యశోద, తహశీల్దార్ బి.అప్పలస్వామి, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, మాజీ ఎంపీపీ మంగి గణపతి, ప్రత్యేక ఆహ్వానితుడు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంచనా బడ్జెట్ ఆమోదం:

ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. 25,435,706 రూపాయలు ప్రారంభ నిల్వగా పేర్కొంటూ 87,76,98,160 రూపాయలు రాబడులుగా పేర్కొన్నారు. ఈ మొత్తం 90,31,33,866 రూపాయలు కాగా మొత్తం వ్యయాన్ని 85,20,35,760 రూపాయలుగా చూపించారు. ఈ మేరకు 21,98,106 రూపాయలు ముగింపు నిల్వగా పేర్కొన్నారు.

రహదారుల నిర్మాణానికి చరిత్రలో మరువలేని నిధులు మంజూరు

విశాలాంధ్ర-జలుమూరు: రెండు దశాబ్దాల రాజకీయ చరిత్రలో మండల అధ్యక్షునిగా రాజకీయాలు చేసిన నేను ఏనాడూ ఇటువంటి అభివృద్ధి చూడలేదని ఇది చరిత్రలో మరువలేనిదని సారవకోట మండల అధ్యక్షుడు చిన్నాల కూర్మినాయుడు అన్నారు. ఒకేరోజు స్థానిక శాసనసభ్యులు బగ్గు రవణమూర్తి కృషి మేరకు ఏడు గ్రామాల్లో 5.20 కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణాలకు భూమి పూజ చేయడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ అన్నారు. శోడ సముద్రం, సవర పేట, కూర్మనాథపురం, కూర్మన్నపేట, సవర కురుడింగి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి కోటి 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం, సింగంవలస, బెజ్జి గోవర్ధన పురం, పురుషోత్తకర్ర, మూగుపురం 3.40 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టడం ఆదర్శమైన కార్యక్రమమేనని మండల అధ్యక్షుడు చిన్నాల కూర్మినాయుడు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నభూతో: నా భవిష్యత్తు అని కొనియాడారు. గత ఐదేళ్లగా ఒక్క గ్రామానికి 10 లక్షల రూపాయలు మంజూరు కి అనేక ఇబ్బందులు పడిన సమయాలు ఉన్నాయని నేడు ఒకే రోజు వీటిని భూమి పూజ కార్యక్రమాలు

చేపట్టడం గర్వకారణంగా ఉందని కూర్మినాయుడు అన్నారు.

40 శాతం ధాన్యాన్ని ప్రభుత్వం కొనేదెప్పుడు..?

మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ

విశాలాంధ్ర - కొత్తూరు: 60 శాతం ధాన్యాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిందని, మిగతా 40 శాతం ధాన్యం ఎప్పుడు కొంటారని పి.ఏ.సిఎస్ మాజీ ఛైర్మెన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పంట కోత పూర్తయిన వెంటనే వాటిని జియో ట్యాగింగ్ చేసి నేరుగా మిల్లులకు అనుసంధానం చేసి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంట కోత పూర్తయి సుమారు మూడు నెలలు కావస్తున్నా ఇంకా 60 శాతం ధాన్యం మాత్రమే రైతుల నుంచి కొనుగోలు చేసి ఆ ధాన్యానికి మాత్రమే చెల్లింపులు జరగడం శోచనీయమని ఆరోపించారు. ఇంకా 40 శాతం ధాన్యం రైతుల వద్దనే ఉండిపోవడంతో రైతులు పండుగ ఎలా జరపాలో తెలియక రైతులు

దిగులతో ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, ఓండ్రుజోల మాజీ ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణమూర్తి, నేరడి ఎంపీటీసీ ప్రతినిధి బోర ఆఫీస్, వైసిపి కొత్తూరు మండల కార్యదర్శి మంగి నరసింహారెడ్డి, క్రిస్టియన్ జిల్లా సంఘం అధ్యక్షులు సొంత్యాన తమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పండగ పూట... పేదవారిని రోడ్డున పడేశారు

- తక్షణమే పునరావాసాన్ని కల్పించాలి
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: పండగ పూట 23 కుటుంబాలను ఇల్లు లేని నిరా శ్రయులను చేశారని ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం చిన్న జొన్నవలస గ్రామంలో సర్వేనెంబర్ 108లో మొదుగుల చెరువు గట్టు ఆర్ అండ్ బి రహదారి అనుకుని ఉన్న 25 సెంట్లు ప్రభుత్వం స్థలంలో తాత్కాలిక ఇల్లు నిర్మించుకొని పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. ఆ స్థలం ప్రభుత్వ స్థలం కావచ్చుని కానీ సుమారు 40 సంవత్సరాలుగా అక్కడ జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయ కక్షలతో ఫిర్యాదు దారులు హైకోర్టును ఆశ్రయించారన్నారు. ఇల్లు తొలగించమని తీర్పు వచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారులు వారికి ప్రత్యమ్నాయం చూపించకుండా తొలగించడం దారుణం అన్నారు. ఎంతో కాలంగా జీవిస్తున్న ఆ 23 కుటుంబాలను రోడ్డున పడేసారని ఆయన విమర్శించారు. పండగ పూట వారికి ఇల్లు లేక వారు పడుతున్న కష్టాలు చూసి చలించి పోయానన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి తక్షణమే పునరావాసం కల్పించాలని ఆ కుటుం బాల మానవత్వంతో ఆదుకోవాలని తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పార్టీ సీనియర్ నాయకులు కోట గోవిందరావు, మాజీ పిఎస్ఈఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీని వాసరావు, కూటుకుప్పల సన్యాసిరావు, మొండేటి కుర్మరావు, దాన్నాన సత్యం, మండల మాజీ సచివాలయాల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్, ఇప్పిలి శ్రీను, స్థానిక సర్పంచ్ ప్రతినిధి గొంటి కృష్ణ స్థానిక నాయకులు రెడ్డి నరసింహారావు దోగాన చిరంజీవి అంబల్ల గోవిందా పోగిరి లక్ష్మణరావు గొంటి అమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డయేరియా రోగులకు వైద్య సేవలు

కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - పొందూరు: మండల కేంద్రం పొందూరు కస్పా వీధుల్లో బుసల కోడుతున్న డయేరియా తగ్గుముఖం పట్టే దశగా వైద్య, పారిశుద్ధ్య సేవలు ముమ్మరంగా అందిస్తున్నారు. సంక్రాంతి పండగ దగ్గర పడుతున్న తరుణంలో తగ్గుముఖం పట్టేంతవరకు తగ్గేదే లేదంటూ పంచాయితీ, వైద్య సిబ్బంది పట్టుపట్టారు. ఈ ప్రాంత ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. ఇంటింటా స్ప్రే ఫాగింగ్ వినియోగిస్తున్నారు. పురవీధుల్లో బ్లీచింగ్ జల్లుతున్నారు. విభృజిస్తున్న డయేరియా లక్షణాలపై తాడివలస వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించింది. వైద్య శిబిరాలు ముమ్మరం చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. హ్యూమన్ మేటాన్యూ మే వైరస్ ప్రబలుతున్న ప్రచార కథనాలు వింటున్నా ఈ గడియల్లో డయేరియాతో చిన్నపిల్లలే రోగాలు పాలవుతున్న దశలో ఈ ప్రాంత ప్రజలు భయం గుప్పెట్లో పెట్టి జీవనం సాగిస్తున్నారు. ఇంతలోనే ఇదే కస్పా వీధికి చెందిన అనకాపల్లి రాము అనే యువకుడు మంగళవారం సాయంత్ర సమయంలో వాంతులు, విరోచనాలు, ఊపిరి సలఫలేనీ పరిస్థితి ఏర్పడడంతో 108 ద్వారా శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మండల కేంద్రంలో డయేరియా ప్రబలిన దృశ్య మంగళవారం ఉదయం జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) భారతి సౌజన్య, డివిజనల్ పంచాయితీ అధికారి వెంకటరమణ, ఎంపీడీవో మన్మధరావు, ఏవో మిశ్రా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు (చిన్నరంగా), సర్పంచ్ రేగిడి లక్ష్మి, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ అన్నెపు రాము, పోలాకి

బాలకృష్ణలతో కూడిన నేతల బృందం పర్యవేక్షణలో మెరుగైన శానిటేషన్ సేవలు అందిస్తున్నారు. తాగునీటి వనరులతో ఎటువంటి కలుషితం లేదని ఆర్ బ్ల్యూఎస్ ఏఈ రాజు డిపిఓకు తెలిపారు. ల్యాబ్ లో నీటి పరీక్షల రిపోర్టును డిపిఓ కు అందించారు. వ్యక్తిగత పారిశుద్ధ్య%శీ% లేకపోవడం వ్యాధి తీవ్రతకు కారణమైంద అన్నారు. నాలుగు రోజులపాటు టాంకర్ల ద్వారా నీటి సరఫరాను చేయాలని ఈవో మోహన్ బాబుకు ఆదేశించారు. వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. వ్యాధి తీవ్రత పట్ల వైద్యులతో చర్చించారు. పంచాయితీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయేరియా నివారించే దశలో భాగంగా మాంసం, చేపలు,విక్రయాలు లేకుండా చూడాలని ఈఓకి ఆదేశించారు. సంక్రాంతి పండగ దగ్గర పడుతున్నందునా పంచాయితీ పాలక సిబ్బంది మేల్కోవలసిన అవసరం ఆసన్నమైందని హెచ్చరించారు. పూర్తిగా అదుపులో వచ్చేంతవరకు వైద్య శిబిరాలు కొనసాగించాలని ఆదేశించారు.